NOTICE is hereby given that the 41st Annual General Meeting (AGM) of the Shareholders of **PHAARMASIA LIMITED** will be convened on Tuesday, 27th day of September, 2022 at 04:00 P.M. IST through Video Conferencing (VC) or Other Audio-Visual Means (OAVM) in accordance with the Ministry of Corporate affairs (MCA) General Circular nos. 2/2022 dated May 05, 2022 and 19/2021 dated January 13th, 2022 and other circulars issued by the Ministry of Corporate Affairs ("MCA") from time to time and Circular no. SEBI/HO/CFD/CMD2/CIR/P/2022/62 dated May 13, 2022 issued by the SEBI (hereinafter collectively referred to as "the Circulars"),without physical presence of members at common venue to transact the business set out in the Notice of 41st AGM. Facility for appointing proxy will not be available for the AGM and hence requirement for attaching the proxy form and attendance slip has been dispensed herewith and are not annexed to the notice of 41st AGM.

The Notice of 41st AGM and the annual report including the Financial Statements for the year ended 31st March, 2022 will be send only by email to all those members, whose email addresses are registered with the Company or its Registrar & Share Transfer Agent (RTA) or with their respective Depository Participants in accordance with MCA Circular(S) and SEBI Circular. Members can join and participate in the 41st AGM through VC/OAVM facility only. The instruction for joining the 41st AGM and the manner of participation in the remote electronic voting or casting vote through the e-voting system during the 41st AGM is provided in the Notice of the 41st AGM. The attendance of the members attending through VC/OAVM will be counted for the purpose of ascertaining the quorum under Section 103 of the Companies Act, 2013. The Notice of the 41st AGM and the annual report will also be made available on the website of the Company at www.phaarmasia.in and on the website of the Stock Exchanges i.e., for BSE Limited at www.bseindia.comand on the website of CDSL at www.evotingindia.com.

Members whose email addresses are not registered with the depositories can register the same for obtaining the login credentials for e-voting for the resolutions proposed in the Notice of the AGM in the following manner:

i. For Physical shareholders- please provide necessary details like Folio No., Name of shareholder, scanned copy of the share certificate (front and back), PAN (self-attested scanned copy of PAN card), AADHAR (self -attested scanned copy of Aadhar Card) by email to Company/RTA email id.
ii. For Demat shareholders - please provide Demat account detials (CDSL-16 digit beneficiary ID or NSDL-16 digit DPID + CLID), Name, client master or copy of Consolidated Account statement, PAN (self-attested scanned copy of PAN card), AADHAR (self-attested scanned copy of Aadhar Card) to Company/RTA email id.

Please note. In order to register your email address permanently, the members are requested to register their email address, in respect of electronic holdings with the Depository, through their concerned Depository Participants.

In compliance with the provisions of Section 108 of the Companies Act, 2013 read with rule 20 of the Companies (Management and Administration) Rules, 2014 and Regulation 44 of the SEBI (LODR) Regulations, 2015, Secretarial Standard -2 issued by the Institute of Company Secretaries of India and MCA Circulars, the members are provided the facility to cast their vote electronically through remote e-voting (Prior to AGM) and e-voting (during the AGM) services provided by CDSL on all the resolutions set forth in the Notice. The details pursuant to the provisions of the Companies Act, 2013 and the Rules are given here under:

(i) Date of completion of sending of Notices: 03rd September, 2022;
(ii) Date and time of commencement of voting through electronic voting : on Saturday, 24th September, 2022 at 9.00 A.M.
(iii) Date and time of end of voting through electronic voting : Monday 26th September, 2022 at 5.00 P.M.
(iv) Members can also cast the vote through electronic voting during the time of Annual General Meeting.
(v) remote e-voting will not be allowed beyond 5.00 PM of Monday 26th September, 2022
(vi) Members who have cast their vote by remote e-voting prior to the AGM may also participate in the AGM through VC/ OAVM facility but shall not be entitled to cast their vote again through e-voting facility available during the AGM.
(vii) Members holding share either in physical or dematerialized form, as on the cut-off date of 20.09.2022, may cast their vote electronically on the Ordinary & Special Businesses as set out in the Notice of the 41st AGM through electronic voting system of Central Depository Services Limited.
(viii) Persons who have acquired shares and have become member of the company after dispatch of notice may attend the AGM and can obtain login ID and password by following the instruction given in AGM notice available at website of Company and stock exchanges.
(ix) A person whose name is recorded in the register of members or in the register of beneficial owners maintained by the depositories as on cut–off date only shall be entitled to avail the facility of remote e-voting as well as e-voting in the general meeting.
(x) For electronic voting instructions, Shareholders may go through the instructions in the Notice of 41st AGM and in case of any queries / grievances connected with electronic voting, Shareholders may refer the Frequently Asked Questions (FAQs) and e-voting User Manual for Shareholders available at the download section of www.evotingindia.co.in

If you have any queries or issues regarding attending AGM & e-Voting from the e-Voting System, you may refer the Frequently Asked Questions ("FAQs") and e-voting manual available at www.evotingindia.com, under help section or write an email to helpdesk.evoting@cdslindia.com.

All grievances connected with the facility for voting by electronic means may be addressed to Mr. Rakesh Dalvi, Manager, (CDSL,) Central Depository Services (India) Limited, A Wing, 25th Floor, Marathon Futurex, Mafatlal Mill Compounds, N M Joshi Marg, Lower Parel (East), Mumbai - 400013 or send an email to helpdesk.evoting@cdslindia.com or call on 022-23058542/43.

for and on behalf of the Board of Directors of
Phaarmasia Limited.
Sd/-
Y.N. Bhaskar Rao
Whole Time Director
DIN No: 00019052

Date : 03-09-2022
Place : Hyderabad

SOURCE NATURAL FOODS AND HERBAL SUPPLEMENTS LIMITED

Registered Office : 201, II Floor, Sumeru Towers, # 54/46, 39th A Cross, 11thMain, Jayanagar 4th T Block, Bangalore – 560 041, Karnataka, India.
Ph: +91(80)-26087733, Email: info@source-natural.com/ cs@source-natural.com
Website: www.source-natural.com CIN: L24231KA1995PLC101742

NOTICE TO MEMBERS FOR 27th ANNUAL GENERAL MEETING, E-VOTING AND BOOK CLOSURE

NOTICE is hereby given that the 27th Annual General Meeting (AGM) of Source Natural Foods And Herbal Supplements Limited is scheduled to be held on **Monday, 26th September, 2022, 11:30 AM** (IST) through Video Conference ('VC')/ Other Audio Visual Means ('OAVM') in compliance with the provisions of the Companies Act, 2013 ('the Act'), SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 and the General Circular Nos. 17/2020 dated 13th April, 2020, Circular No. 20/2020 dated 5th May, 2020, Circular No. 02/2021 dated 13th January, 2021 Circular No. 21/2021 dated 14th December, 2021 and Circular No. 2/2022 dated 13th January, 2022 respectively issued by the Ministry of Corporate Affairs ('MCA') (collectively referred to as 'MCA Circulars') and Circular Nos. SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/79 dated 12th May, 2020, Circular No. SEBI/HO/CFD/ CMD2/CIR/P/2021/ 11 dated January 15, 2021 and Circular No. SEBI/ HO/CFD/CMD2/CIR/P/2022/62 dated 13th May, 2022, respectively issued by SEBI (collectively referred to as 'SEBI Circulars').

In compliance of MCA / SEBI circulars in respect of COVID-19 pandemic and to support 'Green Initiative' of the Company, the Notice of the aforesaid Meeting is being served through electronic mode to your email address registered with your Depository Participant(s) / Registrar and Transfer Agent of the Company i.e. venture capital & corporate investments Private Limited, Hyderabad, as the case may be.

Members who have not registered their email addresses and mobile numbers, are requested to furnish the same to the Company's Registrar and Share Transfer Agent venture capital & corporate investments Private Limited, at https://www.vccipl.com// to get their email addresses and mobile numbers registered temporarily. The Notice of 27th AGM and Annual Report for 2021-22 will also be made available on the Company's website at **https://www.source-natural.com/pages/annual-report-annual-returns** and on the website of the Stock Exchanges i.e. BSE Limited at www.bseindia.com and on the website of VCCIPL at https://www.vccipl.com//.

Pursuant to Regulation 44 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 (Listing Regulation) and Section 108 of the Companies Act 2013 (The Act) read with Rule 20 of the Companies (Management & Administration) Rules 2014, as amended, the Company is pleased to provide members the facility to exercise their vote on the items of business to be transacted at the AGM by electronic means. Members (holding shares both in physical and electronic form) as on the cut-off date i.e. **Monday, 19th September, 2022** can avail the facility to cast their vote on the resolution proposed to be passed at the AGM either through:

- Remote e-voting (i.e. the facility of casting vote by member using an electronic voting system from a place other than venue of AGM): or
- Electronic Voting during the AGM. The Company has opted to provide e-voting during AGM which is integrated with the VC/OAVM platform and no separate login is required for the same. The e-voting window shall be activated upon instruction of the chairman of the meeting during AGM and only those members attending the AGM and who have not cast their vote on the resolutions through remote e-voting and are not otherwise barred from doing so, shall be eligible to vote through e-voting system in the AGM.

The remote e-

సెప్టెంబర్ 17పై బిజెపి, టిఆర్ఎస్ రాజకీయ డ్రామాలు

- కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సెప్టెంబర్ 17 అంశాన్ని బిజెపి, టిఆర్ఎస్ రాజకీయ డ్రామాలాడుతున్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు. శనివారం హైదరాబాద్ అసెంబ్లీలోని మీడియాపాయింట్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. హైదరాబాద్ విలీనంపై మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కే ఉందన్నారు. రాష్ట్రాల్లోకి సిబిఐని అనుమతించొద్దంటూ కెసిఆర్ అనడం ఆశ్చర్యం కలిగిస్తున్నదని చెప్పారు. సిబిఐ విచారణ వద్దంటే, రాష్ట్రంలో సిఐడి విచారణ కూడా జరగొద్దని చెప్పదలిచారా? అని ప్రశ్నించారు. టిఆర్ఎస్, బిజెపి ప్రజాసమస్యలు పక్కన పెట్టి రేషన్‌కార్డులపై బొమ్మల కోసం గొడవ పడడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజల దృష్టి మరల్చడానికే కెసిఆర్ జాతీయ పార్టీ పేరుతో డ్రామాలాడుతున్నారని చెప్పారు.

ఆఫ్రికాలో పెట్టుబడులకు గేట్ వే 'బోట్స్ వానా'

- ఏకో టూరిజం రంగాల్లో విస్తృత అవకాశాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భారత్, బోట్స్ వానా దేశాల మధ్య వ్యవసాయం, పర్యాటక, వ్యాపార, వాణిజ్య సంబంధాలు విస్తరించేందుకు హైదరాబాద్ వేదిక కాగలదని రిపబ్లిక్ ఆఫ్ బోట్స్ వానా హై కమీషనర్ గిల్బర్ట్ షిమానే మంగోలే అన్నారు. రిపబ్లిక్ ఆఫ్ బోట్స్ వానా గౌరవ సభ్యులుగా ప్రముఖ న్యాయవాది శెట్టి ఉదయ్ కుమార్ సాగర్ నియమితులైయ్యారు. శనివారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో 'ఇండియా-బోట్స్ వానా సమ్మిట్'ను ప్రారంభించారు. ఆఫ్రికా ఖండంలోని దిగువ తూర్పున ఉన్న దేశం బోట్స్ వానా అనీ, ఇక్కడ గ్రేట్ సఫారీ, వైల్డ్ లైఫ్ పర్యాటకులను ఆకర్షిస్తున్నదని తెలిపారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు విస్తృత అవకాశాలున్నాయని వివరించారు. ఎంపి లక్ష్మణ్ మాట్లాడుతూ.. రెండు దేశాలు పరస్పర సహకారంతో ముందుకు పోవాలని సూచించారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపరిచేందుకు ఈ సమ్మిట్ దోహదపడుతుందని చెప్పారు.

మాజీ తహశీల్దార్ గుండెపోటుతో మృతి

- 2020లో అవినీతి ఆరోపణలపై ఎసిబి దాడులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అవినీతి ఆరోపణలు.. ఎసిబి దాడులతో సంచలనం రేపిన కేసులోని హైదరాబాద్‌లోని షేక్‌పేట్ మాజీ తహశీల్దార్ చింతల సుజాత (48) అనారోగ్యంతో నిమ్స్‌లో శనివారం ఉదయం మృతి చెందారు. ఆమె షేక్‌పేట్ తహశీల్దార్‌గా పనిచేస్తున్న సమయంలో అవినీతి ఆరోపణలపై ఎసిబి అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆమె నివాసంలో నగదు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. దాంతో ఆమె భర్త ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గోక అజయ్‌కుమార్ తీవ్ర మానసికవేధనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడు. రిమాండ్‌లో ఉన్న సుజాత ప్రత్యేక కోర్టు అనుమతితో భర్త అంత్యక్రియలకు హాజరయ్యారు. ఆ తర్వాత విడుదలైన ఆమెను అనారోగ్యం, మానసిక ఒత్తిడి వెంటాడాయి. అనారోగ్యంతో పంజాగుట్టలోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచారు. 2005 బ్యాచ్‌కు చెందిన చింతల సుజాత.. ముషీరాబాద్ మండల తహశీల్దార్‌గా 2012 నుంచి 2016 వరకు విధులు నిర్వహించారు. ఆ తర్వాత అంబర్‌పేట, హిమాయత్‌నగర్, షేక్‌పేట్ మండలాల తహసీల్దార్‌గా పని చేశారు. ఆమె భర్త అజయ్‌కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా పని చేశారు. వారికి కుమారుడు భరత్ చంద్ర ఉన్నారు. 2020లో షేక్‌పేట్ తహసీల్దార్‌గా బాధ్యత చేపట్టిన సుజాతపై అదే ఏడాది జూన్ 7న అవినీతి ఆరోపణలు రావడంతో ఎసిబి అధికారులు తనిఖీలు నిర్వహించి నగదుతోపాటు బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు. విచారణ పేరుతో మాటిమాటికి సుజాత భర్త గోక అజయ్‌కుమార్‌ను పిలిచి ప్రశ్నల వర్షం కురిపించడంతో ఆయన మానసికంగా కుంగిపోయి చిక్కడపల్లిలో ఉన్న తన సోదరి లలిత మెన్షన్ అపార్టుమెంటులోని ఐదో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. అవినీతి ఆరోపణలతో సస్పెండ్ అయిన సుజాతన నాటి నుంచి అనారోగ్యంతో ఇబ్బంది పడ్డారు. గడ్డి అన్నారంలోని తన తల్లిగారి ఇంట్లో ఉంటూ.. నిమ్స్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్న క్రమంలో చనిపోయారు.

కూతురిపై తండ్రి లైంగికదాడి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కూతురిపై కన్న తండ్రే అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ఈ దారుణ ఘటన నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలో శనివారం వెలుగులోకి వచ్చింది.ఎసిపి కిరణ్ కుమార్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. బోధన్ పట్టణంలోని కాలనీలో ఓ వ్యక్తి(38) భార్య, ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నారు. భార్య కూలీ పనికి వెళ్లగా ఇంట్లో ఉన్న కుమార్తెపై తండ్రి మూడ్రోజులు లైంగికదాడి చేశాడు. మూడ్రోజుల తర్వాత కూతురు తల్లికి విషయం చెప్పడంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు బోధన్ పట్టణ సిఐ ప్రేమ్ కుమార్ నిందితుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఎసిపి ఆధ్వర్యంలో కేసు విచారణ జరిపి నిందితునిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా

'జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలు'

- 17న ఎన్‌టిఆర్ స్టేడియంలో సిఎం బహిరంగ సభ
- పోడు సమస్య పరిష్కారానికి ప్రతి జిల్లాలో సమన్వయ సమావేశాలు
- నియోజకవర్గానికి మరో 500 మందికి దళిత బంధు
- మంత్రిమండలి నిర్ణయాలు

సమావేశం అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్‌తో మంత్రులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ సమాజం రాచరికం నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి వచ్చి ఈ సెప్టెంబర్ 17వ తేదీ నాటికి 75వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయించింది. శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ అధ్యక్షతన కేబినేట్ సమావేశం ప్రారంభమైంది. సుమారు 3 గంటల పాటు జరిగిన సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవ ప్రారంభ వేడుకలు సెప్టెంబర్ 16, 17, 18 తేదీల్లో నిర్వహించాలని తీర్మానించారు. ఏ రోజున ఏయే కార్యక్రమాలు నిర్వహించాలనే దానిపై మంత్రులతో చర్చించి సిఎం నిర్ణయించారు. 16వ తేదీన రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో విద్యార్థులు, యువతీ యువకులు, మహిళలతో భారీ ర్యాలీలు నిర్వహించాలి. సెప్టెంబర్ 17 ముఖ్యమంత్రి కెసిఆర్ పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగిస్తారు. అదే రోజు అన్ని జిల్లా కేంద్రాల్లో మంత్రులు, మున్సిపాలిటి, పంచాయితీ కేంద్రాలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి మండలి నిర్ణయించింది.

అదే రోజు మధ్యాహ్నం బంజారా ఆదివాసీ భవన్‌లను సిఎం ప్రారంభిస్తారు. నక్లెస్ రోడ్డు నుంచి అంబేద్కర్ విగ్రహం మీదుగా ఎన్‌టిఆర్ స్టేడియం వరకు భారీ ఊరేగింపు ఉంటుంది. అనంతరం అక్కడే బహిరంగ సభ నిర్వహిస్తారు. ఈ సభకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తారు. సెప్టెంబర్ 18న అన్ని జిల్లా కేంద్రాల్లో స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానాలు చేస్తారు. కవులు కళాకారులను గుర్తించి సత్కరిస్తారు. తెలంగాణ స్ఫూర్తిని ఘనంగా చాటేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని మంత్రిమండలి నిర్ణయించింది.

'పోడు' పరిష్కారానికి సమన్వయ సమావేశాలు

పోడు భూముల విషయంపై కేబినెట్ సుధీర్ఘంగా చర్చించింది. గిరిజనుల పోడు భూముల సమస్య పరిష్కారానికి ఆయా జిల్లాల వ్యాప్తంగా రెవెన్యూ, ఫారెస్టు, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల ఆధ్వర్యంలో ఆయా జిల్లాల మంత్రుల ఆధ్వర్యంలో, ప్రతి జిల్లాలో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్యలు చేపట్టాలని కేబినెట్ సూచించింది.

నియోజకవర్గంలో మరో 500 మందికి...

ప్రతి నియోజకవర్గంలో మరో 500 దళిత కుటుంబాలకు దళితబంధు అందజేయాలని మంత్రిమండలి తీర్మానించింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో మొత్తంగా అమలుచేస్తున్న నేపథ్యంలో, మిగిలిన 118 నియోజక వర్గాల్లో ప్రతి నియోజకవర్గానికి 500 మంది అర్హులైన లబ్ధి దారులను గుర్తించే ప్రక్రియను త్వరగా ముగించాలని అధికారులను కేబినెట్ ఆదేశించింది.

ఇతర నిర్ణయాలు

- జిహెచ్ఎంసితో పాటు ఇతర మున్సిపల్ కార్పొరేషన్లలో కో ఆప్షన్ సభ్యుల సంఖ్యను పెంచాలని కేబినెట్ నిర్ణయించింది. జిహెచ్ఎంసిలో 5 నుండి 15 వరకు.. ఇతర కార్పొరేషన్లలో 5 నుండి 10 వరకు, కో ఆప్షన్ సభ్యుల సంఖ్యను పెంపు.
- రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ఫారెస్టు యూనివర్శిటీకి కొత్త పోస్టులను మంజూరు.
- సుంకిశాల నుంచి హైద్రాబాద్ నగరానికి నీటి సరఫరా వ్యవస్థను మెరుగు పరచాలని కేబినెట్ నిర్ణయించింది. అందులో భాగంగా అదనంగా 33 టిఎంసిల నీటిని శుద్ధి చేసి సరఫరా చేసేందుకు రూ. 2214.79 కోట్లను మంజూరు.
- నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కోర్టు భవనాల నిర్మాణాలకై 21 జిల్లా కేంద్రాల్లో స్థలాల కేటాయింపు.
- భద్రాచలం ముంపు ప్రాంతాల్లోని 2016 కుటుంబాలకు నూతన కాలనీ నిర్మాణం

17న పాతబస్తీలో తిరంగా యాత్ర

- ఎంపి అసదుద్దీన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సెప్టెంబరు 17న హైదరాబాద్ పాతబస్తీలో తిరంగా యాత్ర నిర్వహించనున్నట్టు ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఒవైసి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనమైన రోజు అని తెలిపారు. ఆ రోజున విమోచన దినోత్సవం జరపాలని కేంద్రం నిర్ణయించిందని, అలాకాకుండా సెప్టెంబర్ 17న జాతీయ సమగ్రత దినోత్సవం జరపాలని కోరారు. ఈ మేరకు విమోచన దినోత్సవంపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, తెలంగాణ సిఎం కెసిఆర్‌కు లేఖలు రాశామని తెలిపారు. హైదరాబాద్ సంస్థానం విమోచన కోసం హిందువులు, ముస్లింలు కలిసి పోరాడారని గుర్తు చేశారు. సెప్టెంబర్ 17న పాతబస్తీలో తిరంగాయాత్ర నిర్వహిస్తామని తెలిపారు. ఎంఐఎం నిర్వహించే బహిరంగ సభలో పార్టీ ఎమ్మెల్యేలంతా పాల్గొంటారని అసదుద్దీన్ ఒవైసి వెల్లడించారు.

ఫోరెన్సిన్ రిపోర్ట్ వచ్చాక తుది నివేదిక

- డిహెచ్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఇబ్రహీంపట్నం ఘటనపై ఫోరెన్సిక్ రిపోర్ట్ వచ్చాక తుది నివేదికను ప్రభుత్వ అనుమతితో విడుదల చేస్తామని రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ జి.శ్రీనివాసరావు తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆపరేషన్లు జరిగిన ఆస్పత్రి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) తెలంగాణ వైద్యవిధాన పరిషత్ పరిధి అనీ, కుటుంబ నియంత్రణ కార్యక్రమం కుటుంబ సంక్షేమ కమిషనర్ పరిధి అంటూ స్పష్టతనిచ్చారు. విచారణ నిష్పక్షపాతంగా జరగాలనే ఉద్దేశంతోనే రెండు డిపార్ట్‌మెంట్ల హెడ్‌లను కాదనీ విచారణాధికారిగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ గా ఉన్న తనను ప్రభుత్వం నియమించిందని తెలిపారు. క్యాంపులో పాల్గొన్న ప్రతి ఒక్కరిని విచారించామనీ, స్టెరిలైజేషన్‌లో జరిగిన లోపాల వల్లే బాధితులు ఇన్ఫెక్షన్ బారిన పడ్డట్టు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్టు డీహెచ్ చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలనీ ప్రభుత్వం ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్‌ను ఆదేశించిన నేపథ్యంలో అవసరమైన నిబంధనలు రూపొందిస్తున్నారని తెలిపారు. నిమ్స్, అపోలో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న మహిళలు పూర్తి ఆరోగ్యంగా ఉన్నారనీ, వారిలో 12 మందిని డిశ్చార్జి చేశారనీ, మిగిలిన వారు మరో ఒకట్రెండు రోజుల్లో డిశ్చార్జ్ అవుతారని వివరించారు.

బిజెపిని పాతరేయాలి

- ప్రజల నమ్మకాన్ని అమ్ముకున్న రాజగోపాల్‌రెడ్డి
- ఎనిమిదేళ్లుగా సెప్టెంబర్ ఉత్సవాలు ఎందుకు చేయలే.. : రేవంత్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో మత విద్వేషాలతో రెచ్చగొట్టేందుకు వస్తున్న బిజెపిని బొందతీసి పాతిపెట్టాలని పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. బిజెపి, టిఆర్ఎస్ మోసాలపై కాంగ్రెస్ పార్టీ తయారు చేసిన చార్జిషీట్‌ను శనివారం నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో విడుదల చేశారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల కారణంగా ఇన్నేండ్లు మత ఘర్షణలకు తావులేకుండా పోయిందన్నారు. ఇప్పుడు మళ్లీ బిజెపి మతం పేరుతో చిచ్చు పెట్టేందుకు కుట్ర చేస్తుందన్నారు. మునుగోడు ప్రజలు చాలా చైతన్యం కలిగిన వారని, మత విద్వేషాగాళ్లకు అవకాశం కల్పించరని ధీమా వ్యక్తం చేశారు. విలీన దినోత్సవం పేరుతో మత కల్లోలం సృష్టించేందుకు బిజెపి కుట్ర చేస్తోందని అన్నారు. ఎనిమిదేండ్లు అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించలేదని ప్రశ్నించారు. వెంటనే రూ.5 వేల కోట్లు కేటాయించి ఏడాది పొడవునా ఉత్సవాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పక్షాన సెప్టెంబర్ 17 నుంచి 2023 సెప్టెంబర్ 17వ తేదీ వరకు ఉత్సవాలు జరుపుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ సమాజాన్ని నిజాం నుంచి విముక్తి చేసింది, రాష్ట్రాన్ని ఇచ్చింది.. దేశం కోసం ప్రాణాలను అర్పించింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు.

కాంగ్రెస్‌ను ఓడించే శక్తి మోడీకి లేదన్నారు. గతంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వచ్చిన 97 వేల ఓట్లను రూ.22 వేల కోట్లకు మోడీకి అమ్ముకున్నారని, అంటే ఒక్క ఓటు సుమారు 2 లక్షల చొప్పున అమ్ముకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి రాజగోపాల్‌రెడ్డి చేసిందానికంటే ఆయనకు పార్టీనే ఎక్కువ ఇచ్చిందని చెప్పారు. ఎంపీగా ఓడిపోగానే ఎమ్మెల్సీ పదవి, ఆ తర్వాత ఎమ్మెల్యే, ఆయన సతీమణికి ఎమ్మెల్సీ టికెట్, సోదరుడికి జెడ్పీటీసీ టికెట్ ఇచ్చి అండగా ఉందన్నారు. ఆయన మాత్రం రాజకీయ భిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీ, ప్రజలను నమ్మించి గొంతు కోశారని విమర్శించారు. నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఎనిమిదేండ్లు అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణకు, మునుగోడుకు ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. చేనేతలపై జీఎస్టీ భారం వేసిందని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని చెప్పారు. గిరిజన యూనివర్సిటీకి ఎనిమిదేండ్లలో కోటి రూపాయలు మాత్రమే ఇచ్చిందని, ఆంధ్రాలో మాత్రం రూ.100కోట్లు ఇచ్చిందని విమర్శించారు. మద్యం, డబ్బుల మూటలతో ఎన్నికలలో గెలిచేందుకు కుయుక్తులు పన్నుతున్నారని, వారి కుట్రను ఛేదించి రానున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, ఎఐసిసి కార్యదర్శి బోసురాజు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, మాజీ ఎంపీలు బలరామ్‌నాయక్, మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే బాలునాయక్, పిసిసి అధికార ప్రతినిధి పున్నకైలాష్ నేత, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలు రైతులకు అందడంలేదు

- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రైతులు ఎండనక వాననక కష్టపడి కాయకష్టం చేస్తూ సాగు చేస్తుంటే.. వారికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందడంలేదని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్రంలోని రైతులకు అందనీయడంలేదని ఆరోపించారు. లోక్‌సభ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో శనివారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి రైతుకూ చేరాలన్నారు. యూరియా ధర పెరిగినా విదేశాల నుంచి రూ.2450కు దిగుమతి చేసుకొని రూ.270కే రైతులకు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్నట్టు తెలిపారు. కెసిఆర్ రుణమాఫీ చేస్తామని చెప్పి ఎంతమందికి చేశారో చెప్పాలన్నారు. 3406 రైతు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పి 1400 కేంద్రాలు పెట్టారు.. సాయిల్ హెల్త్ కార్డు ఇవ్వడం లేదు... రైతుల ఆదాయం రెండింతలు చేస్తానన్న కెసిఆర్ ఎక్కడ అని.. నిర్మల సీతారామన్ ప్రశ్నించారు.

కలెక్టర్‌ని అడగడం అవమానించినట్టేనా?

ప్రతి స్కీమ్‌లో కేంద్ర ప్రభుత్వానికి వాటా ఉంటుందని, అందువలన ప్రధాని ఫొటో ఉండాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. శుక్రవారం హైదరబాద్‌లోని బిజెపి కార్యాలయంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. కేంద్ర వాటాలో ఒక్క రూపాయి కూడా వృథా కాకూడదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి డబ్బులు తీసుకుని ఒక్కరి పేరే ఎలా పెట్టుకుంటారని ప్రశ్నించారు. కలెక్టర్‌ను జడ్జ్ చేసేందుకు అడగలేదనీ, ప్రజలకు అందించే రేషన్‌లో కేంద్రం వాటా, రాష్ట్ర వాటా ఎంత అని క్లారిటీ అడగటం కూడా ఆయన్ను అవమానించినట్టేనా? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఆ వ్యక్తినే విచారణాధికారిగా నియమిస్తారా?

- ప్రొఫెసర్ కోదండరాం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఆస్పత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల వికటించిన ఘటనలో బాధ్యునిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ జి.శ్రీనివాసరావును విచారణాధికారిగా ఎలా నియమిస్తారని టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లోని టిజెఎస్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఒవైసి ఆస్పత్రిలో మరణించిన మహిళను రహస్యంగా ఊరికి తరలించాల్సిన అవసరమేమొచ్చింది? అంటూ ప్రశ్నించారు. ఆ పార్టీ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ పీ.ఎల్.విశ్వేశ్వర్‌రావు మాట్లాడుతూ ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలు లేనందునే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని విమర్శించారు. డాక్టర్ శంకర్ మాట్లాడుతూ.. ఆపరేషన్ల తర్వాత మహిళలను చెత్త ఉన్న చోట పడుకోబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గైనకాలజిస్ట్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ఫ్యామిలీ ప్లానింగ్ అసోసియేషన్ ను నిర్వీర్యం చేశారని విమర్శించారు.

కుటుంబ నియంత్రణ ఆపరేషన్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం

- బాధిత కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి
- వైద్యులపై హత్యానేరం కేసు పెట్టాలి
- నిజనిర్ధారణ కమిటీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్లలో నలుగురు మహిళలు చనిపోవటానికి, మరికొంత మంది అస్వస్థతకు గురికావటానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని పౌరహక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్. నారాయణరావు ఆరోపించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 25న ఇబ్రహీంపట్నం పిహెచ్‌సిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు వికటించి నలుగురు మహిళలు చనిపోవటంపై నిజనిర్ధారణ కమిటీ రెండు రోజులు క్షేత్ర స్థాయిలో పరిశీలించిందని తెలిపారు. 34 మంది మహిళలకు డుబల్ పంచర్ లాప్రోస్కోపి(డిపిఎల్) పద్ధతిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగాయన్నారు. ఆ సమయంలో వారందరికి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని భావించారని తెలిపారు. ఆ తర్వాత నలుగురు మరణించటం చూస్తే సంబంధిత డాక్టర్ల నిర్లక్ష్యంతో పాటు ప్రభుత్వం సరైన సౌకర్యాలు కల్పించకపోవటమే కారణమని నిర్ధారణలో తేలిందన్నారు. ఆసుపత్రిలో కనీస నీటి వసతి, మరుగుదొడ్లు కూడా లేవని చెప్పారు. ఆసుపత్రిలో తగినన్ని బెడ్లు లేవన్నారు. ఒక్కో బెడ్‌పై ఇద్దరిని పడుకోబెట్టటం, కొందరిని కిందనే పడుకోబెట్టటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కనీస సౌకర్యాలు లేని ఆస్పత్రిలో ఒకే రోజు 34 మందికి గంటన్నర వ్యవధిలో శస్త్ర చికిత్సలు చేయటం ఏంటని ప్రశ్నించారు. మహిళల చావుకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. ఈ ఘటనకు ఆస్పత్రి సూపరిటెండెంట్ శ్రీధరన్, క్యాంప్ ఇన్‌చార్జి నాగజ్యోతి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీష్‌రావు బాధ్యత వహించాలన్నారు. చనిపోయిన నలుగురు తల్లులకు చిన్న పిల్లలు ఉన్నందున వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారి భర్తలకు ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున నష్టపరిహారం అందజేయాలన్నారు. పిల్లల విద్యా బాధ్యత చివరి వరకు ప్రభుత్వమే తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనికి బాధ్యత వహిస్తూ మంత్రి హరీష్‌రావు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నిజనిర్ధారణ కమిటీ సభ్యులు పి.ఎం రాజు, ఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నిర్మలమ్మా... అబద్ధాలెందుకమ్మా

- మంత్రి నిరంజన్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నిర్మలమ్మా... అబద్ధాలెందుకమ్మా అని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఆమె చేసిన విమర్శలపై స్పందిస్తూ... కేంద్ర మంత్రి అన్ని అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోడీ హామీ ఏమైందని ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎరువులు, పెట్రోలు, డీజిల్ ధరలు పెంచి రైతుల నడ్డి విరిచారని విమర్శించారు. రూ.1200 డిఏపి రూ.1900, రూ.850 ఎంఓపీ (పొటాష్) రూ.1700, రూ.1200 ధర ఉన్న 24.24.0.18ని రూ.1900కు ఎందుకు పెంచారని ప్రశ్నించారు. తొమ్మిది విడతల్లో 65 లక్షల మంది రైతులకు రైతుబంధు పథకాన్ని కింద రూ.57,880 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద ఏడాదికి మూడు విడతల్లో ఇచ్చే ఆరు వేలు అందుతున్న 33 లక్షల మంది రైతులకేనని చెప్పారు. తెలంగాణ రైతులు దేశంలో అత్యధికంగా వరి ధాన్యం పండిస్తే రాజకీయ కక్షతో ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. పండిన పంటలో కేవలం 25 శాతం మాత్రమే మద్దతు ధరలకు కొనుగోలు చేస్తూ రైతుల ఉసురు పోసుకుంటున్నారని అన్నారు. నల్లచట్టాలు తెచ్చింది మోడీ కాదా? రైతుల ఉద్యమం మీద ఉక్కు పాదం మోపింది మోడీ కాదా? రైతుల నిరసనకు తలొగ్గి క్షమా